263) మలహరి పెద తిరుమలాచార్య కృతి

ప॥ ఆయలేరే యేమిచెప్పె రాతని సుద్దులు నాకు। తాయి మక్కళాలేకాక దయగద్దా తనకు॥

చ॥ కన్నుల జూడనే పట్టె కాకలు సేయనే పట్టె। యిన్నిటా తా నన్నుగూడే డెప్పుడో కాని।
సన్నలు సేయనే పట్టె చవులు చూపనే పట్టె। వెన్నెల బాయిటికి రావేళలేదు తనకు॥

చ॥ నవ్వులు నవ్వనే పట్టె నాలి సేయనే పట్టె। యివ్వలనన్ను గూడేది యెన్నడే రామ।
పువ్వులవేయనే పట్టె బుజ్జగించనే పట్టె। పవ్వళించ బొద్దులేదు పనులేలే తనకు॥

చ॥ మాటలాడనే పట్టె మనసు చూడనే పట్టె। యీాటున గాలుదొక్కేది యెన్నడే తాను।
పాటించి శ్రీవేంకటాద్రిపతి నన్ను నురముపై। తేటలుగా నెక్కించుక దించనెడ లేదు॥